

ఓటు ఆయుధంతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలి

మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 27 మార్చి, 2024 | పేజీలు : 6

# ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయం

**ప్రజాపక్షం / భువనగిరి :** మాజీ పార్లమెంట్ సభ్యులు స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు కీర్తిశేషులు బొమ్మగాని ధర్మ బిక్షం గారి 13వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రసంగిస్తూ నిజాం వ్యతిరేక పోరాటం భూమికోసం భుక్తి కోసం సాగించిన రైతాంగ ఉద్యమంలో ప్రధాన కీలక పాత్ర పోషించినారు కీర్తిశేషులు ధర్మబిక్షం వారి జీవితం ఆదర్శప్రాయం అందరికీ స్ఫూర్తి అని అన్నారు. ఈ సమావేశానికి భువనగిరి సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షత వహించారు శ్రీరాములు గారు ప్రసంగిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట కేంద్రం గా ఏర్పాటు చేసుకొని నిజాం వ్యతిరేక ఉద్యమాలకు ప్రజలను సమీకరించి వేల ఎకరాలు భూములను పంపిణీ చేయించినారని 1942 లో స్టూడెంట్ యూనియన్ పేరుతో విద్యార్థులను ఐక్యపరిచి నిజాం పుట్టినరోజు ను బహిష్కరణ చేయించినారని అన్నారు ఉమ్మడి జిల్లాలో మూడు నియోజకవర్గాలలో వేరువేరుగా మూడు పర్యాయములు శాసనసభ్యులుగా ఎన్నికై నారని రెండు పర్యాయములు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ప్రధాని మొరార్జీ దేశాయ్ ప్రవేశపెట్టిన మధ్య నిషేధానికి వ్యతిరేకంగా ఉద్యమించి దేశ ప్రజలను ఐక్యపరిచి పోరాటా లు నిర్వహించి చట్టాన్ని ఉపసంహరింప చేయించారని అన్నారు. కల్లుగీత కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి 5000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ 480 గుర్తులతో పెద్ద బ్యాలెట్ ఉన్నప్పటికిని ప్రజలు అత్యధిక మెజార్టీతో పార్లమెంటు ఎన్నికలలో గెలిపించి తన అభిమానాన్ని చాటుకున్నారని వారు చేసిన సేవలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం సిపిఐ భువనగిరి మండల కౌన్సిల్ సభ్యులు కోట శంకర్ నాయకులు చిక్క నరసయ్య రేష్మ నేనావత్ నాగమ్మ నేనావతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** చట్టసభలలో పట్టుబట్టి ప్రజా సంఘాల హక్కులను సాధించిన ప్రజల మనిషి, స్వాతంత్ర సమరయోధులు,

తరువాయి 2లో

## ప్రజాస్వామ్యం గెలిచింది మతోన్మాదం, ఫాసిజం ఓడింది

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

**ప్రజాపక్షం/ చౌటుప్పల్:** ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘ కూటమి గెలుపొందడం మతోన్మాద బీజేపీకి చెంపపెట్టు లాంటిదని ఏఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత సెంట్రల్ యూనివర్సిటీలో ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. దేశంలో విద్యా కాషాయీకరణకు బిజెపి పూనుకుంటుందని ఆరోపించారు. భారతదేశ రాజ్యాంగాన్ని సమూలంగా మారుస్తామంటూ బిజెపి చేస్తున్న నేపథ్యంలో వామపక్ష విద్యార్థి సంఘం గెలుపొందడం దేశంలో మార్పుకు దిక్సూచని తెలిపారు. విశ్వవిద్యాలయాలలోనే కాకుండా సాధారణ ఎన్నికల్లో కూడా దేశంలో బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

## ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు పట్టుబడిన నిందితులు, సారా, బెల్లం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** పార్లమెంట్ ఎన్నికలకోడ్ నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది మంగళవారం చింతలపాలెం, మేళ్ల చెర్వు మండల్లాలో మంగళవారం నిర్వహించిన దాడులలో ఒక ద్విచక్రవాహనంతో పాటు సారా స్వాధీనం చేసుకుని పలువురిని అరెస్టు చేయడం జరిగింది.చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన ఆంగోతు గోపి, పద్య ప్రసాద్‌లు ద్విచక్రవాహనంపై రఘునాథ పాలెంకు ఆరులీటర్ల సారాను తరలిస్తుండగా సారాతో పాటు ద్విచక్రవాహనాన్ని సీజ్ చేయడం జరిదింది, అదే విధంగా గుగులోతు రమేష్ ఇంటి వద్ద ఐదు లీటర్ల సారా, 200 కిలోల బెల్లం,800 లీటర్ల బెల్లం వాష్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాదీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్యలు తెలిపారు.ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు, రుక్మరెడ్డి,నరేష్, ధనుంజయ్ పాల్గొన్నారు.

## మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పి.ఓ, ఏ.పి.ఓల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లోక్ సభ ఎన్నికల సందర్భంగా పి.ఓ, ఏ.పి.ఓల మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పి.ఓ, ఏ.పి.ఓలకు ఎన్నికల నిర్వహణ, విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 5664 మంది సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని అలాగే ర్యాండమైజేషన్‌ను మరో రెండు దఫాలుగా చేపట్టం జరుగుతుందన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేయనున్న శిక్షణా కార్యక్రమాల్లో పి.ఓ, ఏ.పి.ఓలు తప్పక హాజరయ్యే విధంగా ఆయ నియోజకవర్గ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ దిశగా ఏర్పాట్లను చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రబంలో సీఈవో అప్పారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు,ఏ.ఓ సుదర్శన్‌రెడ్డి, నరేందర్, ఈడిఎం గఫర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది నియామకం



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది కోసం మొదటి రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా 1052 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 1054 మంది ఏ.పి.ఓ. లు, 2165 మంది ఓ.పి.ఓ. లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జండగే సమక్షంలో మంగళవారం నియమించారు.ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా విద్యా శాఖ అధికారి కే.నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఈ డి.ఎం. సాయి తదితరులు ఉన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ముటా అరెస్ట్



3 లో

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో మంగళవారం జాతీయ సేవా పథకంలో భాగంగా ఏడు రోజుల ప్రత్యేక శిభిరాన్ని దేవరకొండ ఎంకేఆర్ కాలేజి విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమావత్ రవినాయక్ పాల్గొని మాట్లాడుతూ ఏడు రోజుల నుండి విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో గ్రామాన్ని పరిశుభ్రత పచ్చధనం, విద్య, వైద్యం, ఆరోగ్య భ్రూణ హత్యల గురించి విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ అవసరమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం వాలంటీర్లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మద్దిలేటి, ప్రోగ్రాం ఆఫీసర్ మకట్లాల్, ఆర్ప్రియా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ప్రజా పక్షం రిపోర్టర్ పులి నర్సయ్య జన్మదిన వేడుకలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా పక్షం మండల రిపోర్టర్గా పులి నర్సయ్య ప్రజల పక్షాన తన గొంతును వినిపిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. తన జీవితాన్ని ప్రజా సేవలకు అంకితం చేసి ప్రజల వెన్నంటి ఉంటూ ప్రజల సమస్యలను తన గొంతుకై ముందుకు తీసుకువెళ్ళడాని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసుధన్రెడ్డి, ప్రెస్క్లబ్ అధ్యక్షులు దశరథ, తోటి రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ పేలుడులో తప్పిన ప్రమాదం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రానికి చెందిన బంగారోజు ఉపేంద్రచారి కుమారుడు పరమేశ్వర్ తన పాత బైకును బ్యాటరీ సహాయంతో నడిచే విధంగా తయారు చేసి బ్యాటరీ సహాయంతో బైక్ను నడుపుతుండేవాడు. ఈ క్రమంలో గత వారం రోజులుగా తన బైక్ను తీయకపోవడంతో ఒక్కసారిగా సోమవారం రాత్రి బైక్నుండి దట్టమైన పొగ వచ్చి మంటలు రావడంతో గమనించిన పరమేశ్వర్ బ్యాటరీని తీసి బయట వేయడంతో ప్రమాదం తప్పింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/అనంతగిరి:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న కోరారు.మంగళవారం మండలంలోని రంగయ్యగూడెంలో త్రిపురవరం పిహెచ్సి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసన్న శిబిరానికి వచ్చిన ప్రజలకు రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పుల వలన జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎండాకాలంలో వొదులుగా ఉండే కాటన్ దస్తులను ధరించాలన్నారు. వైద్య సహాయం కావాలను కునేవారు ఆరోగ్యకార్యకర్తను,వైద్యాధికారిని సంప్రదించాలన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి సురేందర్, సూపర్వైజర్ విజయ్కుమార్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, కృష్ణమూర్తి, ఆశాలు ఉమా,సుజాత,సైదమ్మ పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమ నాయకుడు సాంబశివుడు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అజ్ఞాతంలో ఉండి పేదల హక్కుల కోసం, ఆదివాసుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రజా నాయకుడు సాంబశివుడు అని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చీర పంకజ్ యాదవ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ, బిసిపి రాష్ట్ర అధ్యక్షులు పర్వతాలు యాదవ్లు అన్నారు. మాజీ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనపురి సాంబశివుని 13వ వర్ధంతి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద వైఆర్పిఎస్ అధ్యక్షులు చల్ల కోటేష్ యాదవ్, వైఆర్పిఎస్ రాష్ట్ర సలహాదారులు బెల్లి నాగరాజు యాదవ్ల ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంబశివుడు అడవి నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చాక సోదరుడు రాములు ఇద్దరు కలసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో ఊరూర ఉద్యమాన్ని బలోపేతం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ అధ్యక్షులు లొడంగి గోవర్ధన్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్, నాయకులు మల్లిక, వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లింగయ్య, ప్రకాష్, మహేష్, హరిబాబు,రమేష్, అంజాద్ పాల్గొన్నారు.

## ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** చట్టసభలలో పట్టుబట్టి ప్రజా సంఘాల హక్కులను సాధించిన ప్రజల మనిషి, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం అని సి పి ఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శాంతి కుమార్ అన్నారు. మంగళవారం ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర చట్టసభలలో తన గల మెత్తి, పట్టుబట్టి ప్రజా సంఘాల హక్కులను సాధించినమహాయోధుడైన స్వర్గీయ కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం 13వ వర్ధంతి సందర్భంగా అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామం పరిధిలోని తాటి వనంలో సిపిఐ పార్టీ గీతా పనివారల సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శాంతి కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మాభిక్షం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడని పేర్కొన్నారు. 1957 వ సంవత్సరంలో ఖమ్మం జిల్లా పరిధిలోని గార్ల గ్రామంలో గీత పనివాళ్ల సంఘాన్ని స్థాపించాడని, అనంతరం ప్రతి గ్రామంలో గీత పని వారల సంఘాలను ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. 1952 వ సంవత్సరంలో ఉమ్మడి జిల్లా లోని సూర్యాపేట ఎమ్మెల్యేగా, 1957 నో నకిరేకల్ ఎమ్మెల్యేగా, 1963 లో నల్లగొండ ఎమ్మెల్యేగా ధర్మ బిక్షం గెలుపొందడం జరిగిందని, అలాగే/199092 సంవత్సరాలలో రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ నుండి విజయం సాధించాడని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధిగా చట్టసభలలో ప్రజా సంఘాల హక్కులకై తన గలమెత్తి, పట్టుబట్టి హక్కులను సాధించిన మహాయోధుడని కొనియాడారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు ధర్మ బిక్షం ప్రభుత్వాలతో పోరాడి ఎక్స్రేషన్ మంజూరు చేయించిన ఘనుడన్నారు. ఈ ఎక్స్రేషియా తొలుత 10వేల రూపాయలు ఉండగా అంచెలంచలుగా 2 లక్షల రూపాయల వరకు చేయించాడని, అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతిగీత కార్మికునికి200 రూపాయలు పెన్షన్ మంజూరు చేయించిన మహానుభావుడ నీ ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉం ప్రతి గ్రామానికి తాటి ,ఈత చెట్లు పెంపొందించుకునేందు కై ప్రభుత్వాలతో పోరాడి 5 ఎకరాల భూమిని కేటాయించాలని పట్టుబట్టి 560 జీవోను సాధించిన ఘనుడు ధర్మ బిక్షమని పేర్కొన్నారు. తన జీవితాన్ని ఉద్యమాలకు, పోరాటాలకు, ప్రజా హక్కుల సాధనకై గడిపిన ధర్మభిక్షం ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నిమ్మల అంజయ్య గౌడ్, చిలుకూరి లక్ష్మయ్య గౌడ్, జలంధర్, సైదులు, వెంకట్ నర్సు, కుమ్మరి మల్లయ్య, బోడ నరసింహ, పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం దొంగతనం

**ప్రజాపక్షం/చింతలపాలెం(మేళ్లచెర్వు):** మండలంలోని వెల్లటూరు గ్రామంలోని యూపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం దొంగలించడం జరిగింది.ఈ నెల 25,25 తేదీలలో పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో మంగళవారం ఉదయం పాఠశాలను తాత్కాలిక స్కావెంబర్ కేతపల్లి వెంకటేశ్వర్లు ప్రారంభించే క్రమంలో పాఠశాల ఆఫీస్ రూం తలుపులు పగులగొట్టి ఉండటంతో వెంటనే అతను పాఠశాల హెచ్ఎం బి.శ్రీనునాయక్ ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే హెచ్ఎం పాఠశాలకు రావడం జరిగింది. పాఠశాలలో ఆఫీస్రూంకు వెళ్ళి చూడగా పిడిఎస్ బియ్యం దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని వెంటనే హెచ్ఎం మేళ్లచెర్వు పోలీస్టేషన్లో పిడిఎస్ బియ్యం దొంగతనం ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## వైభవంగా బోనాలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శతాబ్దాల చరిత్ర గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి మూడు రోజుల జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండాల ప్రవేశంతో జాతర ముగిసింది. అనంతరం గ్రామంలోని మహిళలు బోనాలతో తరలివచ్చి శివసత్తులు పోతు రాజు విన్యాసాలతో అంగరంగ వైభవంగా బోనాలను ఊరంతా ఊరేగిస్తూ ఆలయ ప్రాంగణంలోని శ్రీ భద్రకాళి అమ్మవారికి సమర్పించారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా ఆహ్లాదకరంగా మారిపోయింది. బోనాలతో వచ్చే మహిళలకు ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక్ కుమారులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల సందీప్, మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ధర్మకర్తలు లండ కలమ్మ,పెరమాల జోజీ, కొండ వెంకన్న, వాకిటి బిక్షం , ముత్యాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జాతర

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని సల్కు నూరు గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జాతరను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ జాతర కోసం ప్రజలు పార్టీలకతీతంగా చిన్న పిల్లలతో సహా పాల్గొన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వందల సంవత్సరాల నుంచి వస్తున్న జాతర క్రమం తప్పకుండా ప్రజలు హోలీ తథానంతరం తెల్లారి జాతరను నిర్వహించి దేవుని కల్యాణం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చాడ శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవతు శంకర్ నాయక్ ,గ్రామ మాజీ సర్పంచ్ తమ్మడ బోయిన రామన్న, అంకపాక రాజు, ఎంపీటీసీ గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



**ప్రజాపక్షం/మునుగోడు:** బైకు అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడు మండల పరిధిలోని ఎలగలగూడం గ్రామానికి చెందిన తీర్పారి స్వామి,దామ్ కిరణ్ ఇద్దరు మునుగోడు మండల కేంద్రంలో పని ముగించుకొని తన స్వగ్రామానికి వెళ్తుండగా చిట్యాల రోడ్లో జక్కలవారిగూడెం శివారులో బైకు అదుపుతప్పి గుంతలో పడ్డారు. ఈ ప్రమాదంలో తీర్పారి స్వామి అక్కడికక్కడే మృతిచెందగా వెంట ఉన్న దామ్ కిరణ్కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుని తండ్రి తీర్పారి బిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని కలిసిన మాజీ ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డికి భాస్కర్‌రావు పుష్పగుచ్ఛం అందచేసి అభినందించారు. భాస్కర్‌రావు వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కోదా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

## వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మునుగోడుః** మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన జంగిలి శ్రవణ్ కుమార్ వివాహ ఖర్చులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒట్టికోటి శేఖర్ తమవంతు ఆర్థిక సహాయంగా మంగళవారం శ్రవణ్ కుటుంబ సభ్యులకు 10 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జంగిలి నాగరాజు, గుండు రవీందర్, జాల కృష్ణ, జె.వి గునగంటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు దరఖాస్తు తేదీ పొడగింపు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణలోని గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతులలో గల బ్యాక్ లాగ్ సీట్లకు దరఖాస్తు తేదిని ప్రభుత్వం ఈనెల 30వ తేది వరకు పొడగించినట్లు మండల కేంద్రంలోని ఎస్సి గురుకుల పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ మంచికంటి రమణమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆసక్తి కల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నిర్లక్ష్యపు నీడలో ప్రభుత్వ వాహనాలు



**ప్రజాపక్షం/నందికొండః** ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కొనుగోలు చేసిన వాహనాలను అధికారులు వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మరాయి. అధికారుల నిర్లక్ష్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా ప్రజల సొమ్ము నేల పాలవుతుంది. ఇందుకు నందికొండ మున్సిపాలిటీలోని వివిధ శాఖల్లో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ వాహనాలే సాక్ష్యం. ప్రజలకు సకాలంలో సేవలందించేందుకు ప్రభుత్వం వాహనాలను కొనుగోలు చేసి అధికారులకు అందిస్తే వాటిని మూలాన పడేసారు ఈ ఘటన నందికొండ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. గతంలో మున్సిపాలిటీ ఏర్పడకముందు ఈ వాహనం ఆరోగ్యశాఖ ఆధీనంలో ఉండేది ఆ శాఖవారు ఈ వాహనాన్ని ప్రతీ రోజు విరివిగా ప్రజల సౌకర్యార్థం వినియోగించేవారు నందికొండ మున్సిపాలిటీ గా ఏర్పడిన తరువాత స్థానిక ఆరోగ్య శాఖను వేరే ప్రాంతానికి తరలించడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధీనంలో ఉన్న ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని బయటి వ్యక్తులు ఆక్రమించుకోవటంతో అప్పటి వరకు కార్యాలయంలో మంచి కండిషన్‌లో ఉన్న ఈ వాహనాన్ని ఇలా రోడ్డు పక్కన కంప చెట్ల మధ్య పడవేయటం జరిగింది. మున్సిపాలిటీ ఏర్పడి ఇప్పటికి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటివకు ఈ వాహనాన్ని పట్టించుకునే నాథుడే లేడు కనీస మరమ్మతులు చేయించకుండా ఇలా పక్కన పడవేయటం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షిగా నిలుస్తున్నాయి.ఇలా ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న వాహనాలు ఏళ్ల తరబడి మూలనపెట్టినా అధికారులు వాటిని రిపేరు చేసేందుకు గాని,వేలం వేసేందుకు గాని అనుసరించాల్సిన చర్యల గురించి మాత్రం నోరెత్తరు. ఇలాంటి వాహనాలకు ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని వాటిని వేలం వేయాల్సి ఉంటుంది. కానీ అవేవి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాటిని వేలం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.

# క్షయవ్యాధిపై అవగాహనను ఉద్యమంగా మార్చాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌:** ప్రజల్లో క్షయవ్యాధిపై అవగాహనను కార్యక్రమాన్ని భారీ ఉద్యమంగా మార్చి అవగాహనను పెంపొందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు.ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని లింగగిరిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రభావంతమైన చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు.క్షయవ్యాధిని కొందరు కలంకంగా భావిస్తున్నారన్నారు. రెండు వారాలకు మించి దగ్గు,రాత్రివేళల్లో చెమటలు పట్టడం,బరువు తగ్గడం,ఆకలి మందగించడం,తెమడలో రక్తజీరలు వంటి లక్షణాలు కలిగినటువంటి వారు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలని,వ్యాధి లక్షణాలు నిర్ధారణ అయిన వారికి ఉచిత మందులు,రోగులకు పోషకాహారం నిమిత్తం నెలకు రూ.500లు చికిత్సా కాలంలో ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌వో పద్మ, హెచ్‌ఈవో గజగంటి ప్రభాకర్, మమత, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్,ల్యాబ్ టెక్నిషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

**ప్రజాపక్షం /భువనగిరి రూరల్:** రాత్రి సమయంలో మూసి ఉన్న వైన్స్ షాపులే టార్గెట్గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను యాదాద్రి భువనగిరి జోన్ పోలీసులు చేధించారు. భువనగిరి లోని డీసీపీ క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర మంగళవారం ఈ చోరీకి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత అయిదు రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లిలో రాత్రి సమయంలో దుర్గ వైన్స్ షెట్టర్ పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తుల చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన తుర్కపల్లి పోలీసులు గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన నిందితుల వివరాలను సేకరించారు. వారి దర్యాప్తులో భాగంగా కామారెడ్డి పట్టణానికి చెందిన పిన్నోజు రవి గతంలో వైన్స్ చోరీలకు పాల్పడుతుండడంతో పాటు, పలు రకాల దొంగతనాలకు పాల్పడుతూ 13 కేసులలో జైలు అనుభవించాడు. రవి కరీంనగర్ జైల్లో శిక్ష అనుభవిస్తుండగా 2023 డిసెంబర్ 5వ తేదీన మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం గాగిలాపూర్కు చెందిన బైరప్పగారి హరీష్ హుస్నాబాద్ పీఎస్ పరిధిలో ఒక చోరీ కేసులో కరీంనగర్ జైలుకు తరలించారు. వీరిద్దరూ జైల్లో పరిచయమై కలిసి చోరీలకు పాల్పడాలని నిర్ణయించుకున్నారు. బెయిల్ కరీంనగర్ జైలు నుంచి విడుదల అయ్యారు. అక్కడి నుంచి వచ్చి రాజాపేట వద్ద ఒక వైన్ షాపులో చోరీకి పాల్పడ్డారు. ఈ కేసులో నల్గొండ జైలుకు వెళ్లారు. అక్కడి నుంచి బయటకు వచ్చి యాదాద్రి జిల్లా మోత్కూర్ మండలం ముసిపట్ల గ్రామానికి చెందిన శాఖాపుర నవీన్, సిద్దిపేట పట్టణానికి చెందిన చెప్యాల నర్సింహులు సహాయంతో తుర్కపల్లిలో వైన్స్లో చోరీకి పాల్పడి రూ 3,45,600 , 8 మద్యం బాటిల్స్ను అపహరించారు. చోరీకి పాల్పడ్డ ప్రదేశం వద్ద సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులు రెండు ద్విచక్ర వాహనాలపై జగదేవపూర్ వైపు వెళ్తుండగా పోలీసులకు వాసాలమర్రి వద్ద సోమవారం సాయంత్రం కనిపించడంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో నలుగురు నిందితులు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. వీరి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రూ. 2, 04, 000 లక్షల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపించినట్లు డీసీపీ వెల్లడించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న A1 రవి పై గతంలో 13 కేసులు, A2 హరీష్ పై 6 కేసులు, A3 నవీన్ పై రెండు కేసులు ఉన్నాయి. ఇలా వరుస చోరీలకు పాల్పడుతున్న వీరిపై పిడి యాక్ట్ పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ వెల్లడించారు. సీసీ కెమెరాల ద్వారానే నిందితులను గుర్తించగలిగామని, ప్రజలంతా గృహాలు వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రాత్రి సమయాల్లో దుకాణాలలో, వైన్సులో నగదును ఉంచకూడదని సూచించారు. ఈ కేసును ఛేదించిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, యాదాద్రి ఏసీపీ రమేష్ కుమార్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్ రావు, తుర్కపల్లి ఎస్ఐ తక్యోద్దీన్, సిబ్బంది శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రదీప్ కుమార్, రవి నాయక్, నిరంజన్‌శివకుమార్ లు పాల్గొన్నారు

## క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/నేరేడుచర్లః** పట్టణంలోని మహాత్మజ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలలో చదవుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, జూనియర్ ఖోఖో క్రీడాకారులకు సోనిమ సక్రు సేవాసమితి మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో క్రీడాదుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బి.వెంకటప్పయ్య, ఉపాధ్యాయులు, అడ్వకేట్ శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## ఎన్నికల నియావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




**ప్రజాపక్షం/నడిగూడెంః** త్వరలో జరగబయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జి. అజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేసి ఆయన మాట్లాడారు.మండలం ఖమ్మం, వరంగల్,సూర్యాపేట జిల్లా సరిహద్దులకు అనుకుని ఉన్నందున ప్రతిరోజు పోలీసులతో గట్టి నిఘా పెట్టామని, ఎవరైనా రాత్రి,పగలు గుంపులుగుంపులుగా గ్రామాలలో సంచరించిన, వాహనాలలో డబ్బు, మాదకద్రవ్యాలు తరలించిన చట్టపరమైన చర్యలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాహనాల తనిఖీల్లో ఆయన వెంట పోలీస్ సిబ్బంది సురేష్ ఉన్నారు.

## విద్యార్థి జయంత్‌ను పరామర్శించిన ఎంపి బడుగుల



**ప్రజాపక్షం/గరిడేపల్లిః** ఇటీవల పదవతరగతి పరీక్షా రాసి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురైన మండలంలోని పొనుగోడు ఎంపిటిసి 1 రామ్‌మల్లమ్మ మనవడు రామ్ జయంత్‌ను రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ పరామర్శించి వారికి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. జయంత్ యొక్క ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి రణపంగ సైదులు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్‌సైదులు,మధు,శివ పాల్గొన్నారు.

## హిందు మహిళలపై దాడులు జరిగితే సహించేది లేదు

**ప్రజాపక్షం/చండూరుః** హిందు మహిళలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని బిజెవైఎం రాష్ట్ర నాయకుడుడ పిన్నింటి నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన చండూరులో మాట్లాడుతూ హోలీ సంబరాలలో భాగంగా ఉప్పల్ దగగ్ర లోని చెంగిచెర్ల లో మోళీ జరుపుకుంటున్న మహిళల పైన కొంత మంది గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. భారతీయ జనతా యువమోర్చ వారికి అండగా ఉంటుందని తెలిపారు. హిళలపై దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లేని యెడల బిజెవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన



**ప్రజాపక్షం/నడిగూడెం:** వ్యవసాయ విస్తరణ యజమాన్య సంస్థ సమేతి , వ్యవసాయశాఖ వారి ఆర్థిక సాయంతో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నందు సేంద్రీయ వ్యవసాయంపై వృత్తి నైపుణ్య శిక్షణ ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని సిరిపురం గ్రామంలో సమీకృత సేంద్రయ వ్యవసాయ పద్ధతులపై క్షేత్రసందర్శన నిర్వహించినట్లు కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు.ఎకరంన్న పొలంలో సేంద్రీయ వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు,గడ్డిజాతి పంటలు, పండ్ల తోటలలో సమగ్ర సేంద్రీయ వ్యవసాయ విధానాలు పాటించడం ద్వారా రైతులు ఆదాయ పొందవచ్చని రైతులకు వివరించారు.కెవికె మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ జీవామృతం,ఘనజీవామృతం, వేస్ట్ డికంపోజర్, వర్మికంపోస్టు తయారు చేసుకుని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకుని భూసారం పెంచుకోవచ్చని తెలిపారు.సేంద్రీయ పద్ధతిలో వివిధ రకాల కాషాయలు ద్వారా వివిధ రకాల చీడపీడలను నివారించవచ్చని రైతులకు వివరించారు.సేంద్రీయ పద్ధతులను అభ్యుదయ సేంద్రీయ రైతు వి.శేషుకుమార్ రైతులకు వివరించారు.కార్యక్రమంలో రైతులు రామారావు,భూపాల్‌రెడ్డి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిచ్చునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దామోదర్‌రెడ్డి



**ప్రజాపక్షం / చివ్వెంల:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధారావత్ బిచ్చునాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చివ్వెంల మండలంలోని గాయంవారిగూడెం పరిధిలోని బండారి తండాకు చెందిన బిచ్చునాయక్ అనారోగ్యంతో మృతి చెందడం బాధకరమన్నారు. అనంతరం ఆయన మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చింతామళ్ల రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ దారావత్ వీరన్న, జెర్రిపోతుల కృష్ణయ్య, కలకోట్ల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మసీద్‌లో ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం / కోదాడ:** పట్టణంలోని శ్రీరంగాపురం మజీద్‌లో నల్లం సుధాకర్‌మీనాకుమారి దంపతులు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని ప్రతిఏడాది మసీద్‌లో తాను ఇఫ్తార్ విందులు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సుధాకర్ మత సామరస్యాన్ని సేవాభావాన్ని పలువురు అభినందించారు.

## ఎంఎల్‌ఏను కలిసిన వంశరాజ్ సంఘం నాయకులు

**ప్రజాపక్షం / రామన్నపేట:** మండలంలో నూతనంగా ఏర్పడిన వంశరాజ్ సంక్షేమ సంఘం ఏర్పాటు కాగా మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిశారు. ఈ సందర్భంగా వారు సంఘానికి స్థలం, భవన నిర్మాణ ర్పాటుకు కృషి చేయాలని వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, వంశరాజ్ సంఘం అధ్యక్షుడు శ్యామల సత్తయ్య, నాయకులు బండారి దుర్గయ్య, ఒంటెద్దు రమేష్, చిందం భిక్షం, శ్యామల నాగరాజు, ఆందన్, గణేష్, యాదగిరి, మహేష్, బుచ్చయ్య, మంగ్య, మారయ్య, శ్రీకాంత్, బాలకృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం / తుంగతుర్తి:** పశువులలో వచ్చే ప్రమాదకరమైన వ్యాధి గాలికుంటు వ్యాధిని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి కుమారస్వామి అన్నారు. మంగళవారం తుంగతుర్తి పశువైద్య శాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు నిండిన ప్రతి పశువుకు టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. ఈ వ్యాధి గర్భందాల్చిన పశువులకు వచ్చినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువులకు ఈ వ్యాధి సోకినట్లయితే పూర్తిగా పాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఈ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవీన్, మమత, సిబ్బంది సుష్మా, మహేష్, బుచ్చిబాబు, రైతులు బిక్షం, కిరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో ముగిసిన శ్రీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం / సూర్యాపేట రూరల్:** పిల్లలమర్రి శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 20నప్రారంభమైన ఆధ్యాయన బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి నిర్వహించిన వేడుకలతో ముగిశాయి. చక్రవర్తి నిర్వహించిన అనంతరం శ్రీపుష్పయాగం, ద్వాదశారోధన, ధ్వజరోహణం, మూగబలి, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ రాజబాబురెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశపార్యపర్య ధర్మకర్త ఉమ్మెంతుల ఆప్లోదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు మాగంటి వరదాచార్యులు, ముదుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవచార్యులు, గోమఠం రాఘవచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లిఖార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న యువకుడు



**ప్రజాపక్షం / రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి మహేష్ తన నిజాయితీని చాటుకున్నాడు. రామన్నపేట కెనరా బ్యాంకు పరిధిలోని ఏటీఎంలో ఈ రోజు ఉదయం డబ్బులు విత్ డ్రా కోసం వెళ్లగా అక్కడే అంతకుముందే డ్రా చేసిన వ్యక్తి రూ.9వేలు మరిచిపోయి ఉండడంతో గమనించి ఆ డబ్బులను రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.మల్లయ్యకు అప్పజెప్పడం జరిగింది. తరువాత డబ్బులు మరిచిపోయిన నీర్నెముల గ్రామానికి చెందిన కట్ట కుమార్ బ్యాంకును సంప్రదించి వివరాలు సీసీ టీవీలో చూడగా తన తరువాత డబ్బులు విత్‌డ్రా చేసిన వ్యక్తి వివరాలు తెలుసుకోని అతనితో మాట్లాడగా రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో డబ్బులు అప్పజెప్పానని చెప్పడంతో స్థానిక ఎస్ఐ మల్లయ్యను కలవగా డబ్బులు పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పిన మహేష్‌తో డబ్లును మరిచిపోయిన వ్యక్తికి అప్పచెప్పడం జరిగింది. నిజాయితీ చాటుకున్న మహేష్‌ను రామన్నపేట ఎస్ఐ మల్లయ్య, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పులి భిక్షం, అప్పం సురేందర్, పోలీసు అధికారులు అభినందించారు.

## రెండు లక్షల రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేయాలి

**ప్రజాపక్షం / నేరేడుచర్ల:** కాంగ్రెస ప్రభుత్వం రైతులకు రెండులక్షల రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి బ్యాంకర్లు రైతులపై చేస్తున్న ఒత్తిడిని నిలువరించాలని మాజీ సర్పంచ్, క్రాంతినికేషన్ అధ్యక్షులు సుంకరి క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలల హామీలలో కొన్ని నెరవేర్చినప్పటికి రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటి వరకు నెరవేర్చకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. బ్యాంకుల్లో రుణాలపై వడ్డీపై వడ్డీ భారమవ్వడం, బ్యాంకుల నుండి నోటీసులు రావడం, కనీసం వడ్డీ కడదామన్న, రెన్యూవల్ చేసుకుందామన్న తిరిగి రుణమాఫీ వర్తిస్తుందో లేదో అన్న ఆందోళనలో రైతులు ఉన్నారని ఆయన అన్నారు. రుణమాఫీ చేసేంతవరకు బ్యాంకర్లు రైతులపై ఒత్తిడి లేకుండా చూడాలని, రుణమాణమాఫీ చేస్తానన్న హామీని రెన్యువల్ చేసుకున్నవారికి వర్తించేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మండల వైస్ ఎంపిపి ఎన్నిక వాయిదా

**ప్రజాపక్షం / కోదాడ:** మండల వైస్ ఎంపిపి ఎన్నిక వాయిదా వేసినట్లు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ పేర్కొన్నారు. ఎంపిపి రాజీనామా చేయడంతో వైస్ ఎంపిపిని ఎంపిటిసిలు ఎంపిపిగా ఎన్నుకున్నారు.దీంతో కోదాడ వైస్ ఎంపిపి పదవి ఖాళీగా ఉంది. కాగా మంగళవారం వైస్ ఎంపిపి ఎన్నికకు ఆర్డీవో సూర్యనారాయణ సమావేశం ఏర్పాటు చేశారు.మండలంలో 9 మంది ఎంపిటిసిలు ఉండగా సమావేశానికి ఎవరూ రాకపోవడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. కాగా వైస్ ఎంపిపి పదవికి ముగ్గురు పోటీ పడుతున్నట్లు సమాచారం.తొగర్రాయి ఎంపిటిసి లిక్కి గురవమ్మ, చిమిర్యాల ఎంపిటిసి కలకొండ సౌజన్య, నల్లబండగూడెం ఎంపిటిసి ఎర్రమల క్రాంతిలు వైస్ ఎంపిపి పదవి ఆశీస్తున్నట్లు తెలుస్తుంది. కాగా వైస్ ఎంపిపి ఎన్నిక అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది.

## వాగులో వ్యర్థాలు పడేయకుండా చూడాలని కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం / కోదాడ:** పట్టణ పరిధిలోని తమ్మర వాగులో ఆరోగ్యానికి హాని కలిగించే వ్యర్థ పదార్థాలను పడేస్తున్నారని వాటి ప్రభావంతో సమీప నివాసాలకు దుర్వాసన వస్తుందని, పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు,ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని వాటిని నిరోధించాలని సామాజిక కార్యకర్త బషీరుద్దీన్ మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందచేవారు. వ్యర్థాలను పడేసేవారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు వాగు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ



**ప్రజాపక్షం / గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల, కొమ్మాయిపల్లి గ్రామాలలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రత్యూష, యాకుబు, ప్రవీణ్, గోపాల మిత్రలు గోవింద్, నరేష్, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు అవసరం: ఏఐవైఎఫ్



ప్రజాపక్షం / వలిగొండ: భగత్ సింగ్, రాజు గురు, సుకుదేవ్ ల వర్ధంతి సందర్భంగా అరూరు గ్రామంలో వలిగొండ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గురువారం తో నాలుగు రోజులు అవుతున్నాయి యువకులు ఉత్సాహంగా ముందు కొచ్చి ఆటలో పాల్గొంటున్నారని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ అవినీతి, అక్రమాలను పారద్రోలడానికి యువత రాజకీ యాలకు ఆకర్షితులు కావాలని, చెడు వ్యసనాలను దూరం చేసేందుకు,ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు అవసర మని అన్నారు.క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా అవసరమని, గ్రామీణ స్థాయి నుండే క్రీడలను ప్రోత్సహించి అధిక నిధులు కేటాయించాలన్నారు.ప్రస్తుత సమాజంలో యువత, విద్యార్థులు కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమిత మైన సమయంలో, యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీ సేందుకు ఏఐవైఎఫ్ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మేడి దేవేందర్, నరేష్, పృథ్వీ రాజ్, కృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యను కలిసిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిన్నం శ్రీనివాస్



ప్రజాపక్షం / భువన-గిరి రూరల్: ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నం శ్రీని వాస్ భువనగిరిలో మంగళవారం కలి శారు. చందుపట్ల గ్రామ అభివృద్ధికి నిధులు కేటా యించాలని ఎమ్మెల్యేను శ్రీనివాస్ కోరారు. తమ గ్రామానికి ప్రత్యేక నిధుల కేటాయించాలని కోరారు. అనంతరం శాలువాతో ఎమ్మెల్యేను శ్రీనివాస్ సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు సిరికొండ శివకుమార్, వెంకష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర ఐటిసి సీజ్

ప్రజాపక్షం / మిర్యాలగూడ: మిర్యాలగూడ మున్సి పల్ పరిధిలో శ్రీనివాస్‌నగర్ కాలనీలో నాగేంద్ర ఐటీసీ యాజమాన్యం ఆస్తి పన్ను చెల్లించకపోవడంతో కేంద్రాన్ని మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ అధికారులు కేంద్రాన్ని సీజ్ చేశారు. ఐటీసీ సుమారు రూ.2,86,392 బకాయి ఉండగా ప్రభుత్వం వడ్డీ రాయితీ వల్ల రూ.93,564లు మాఫీ ఉంటుందని, రూ.1,92,828 చెల్లించాల్సి ఉంటుందని చెప్పినా కేంద్రం యాజమాన్యం వినకపోవడంతో కేంద్రానికి తాళాలు వేశామని కమీషనర్ తెలిపారు. అదేవిధంగా స్థానిక డాక్టర్స్ కాలనీలో ఇక్బాల్ బేగం కాంప్లెక్స్‌లోని 9 షాపులు రూ.4.5లక్షలు ఆస్తి పన్ను బకాయిలు ఉండడంతో నోటీసులు ఇచ్చి నేడు సీజ్ చేశారు. భారీ బకాయిలు ఉన్న వారికి నోటీసులు ఇచ్చిన అనంతరం చెల్లించకపోవడంతో సీజ్ చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో అధికారులు కల్యాణి, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాపక్షం / చండూరు: చండూరు మండలం తుమ్మ లపల్లి లోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవా లలో భాగంగా మంగళవారం రోజు స్వామివారి రథో త్సవ కార్యక్రమంను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, చండూరు మున్సిపా లిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ , చండూరు ఎస్ఐ సురేష్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బోయ పల్లి రాములు , కేతమల్ల ప్రకాష్,జిల్ల నర్సింహ్మా, కురు పాటి వెంకటమ్మ, పూజారి కారువంగ నర్సింహ్మా శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి



ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ : యునైటెడ్ పాస్టర్ ఫలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ రన్ ఫర్ జీసస్, ఈస్టర్ పండుగ పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు మరణం అనం తరం తిరిగి మూడవరోజు పునరుత్థాన జరిగే ఈస్టర్ పండగకు ముందు రోజు రన్ ఫర్ జీసస్ భారీ ఎత్తున ఏర్పాటు చేయడం అభినందనీయమని, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల న్నారు.జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు ప్రీతి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమా నికి సుమారు 3000 మంది పాల్గొంటారని, ప్రతి ఒక్క రికి క్యాప్ లను, టీ షర్ట్ లను ఉచితంగా పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్ ఫలోషిప్ చీఫ్ అడ్వైజర్ దాసరి ప్రశాంత్ కుమార్, ఫలోషిప్ అధ్యక్షులు కత్తి డేవిడ్ రాజు, కార్య దర్శి పి సైమన్, కోశాధికారి రవికుమార్, గౌరవాధ్య క్షులు ఎం యేసయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే జాన్ బాబు, ఆర్. తిమోతి, సిఎస్ఐ సెకరెటరీ సంపూర్ణ దేవి, కన గల్లు అధ్యక్షులు సామ్యూల్ జేమ్స్, తిప్పర్తి అధ్యక్షులు పేర్ల శాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ : లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన గదిలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహిం చారు. నల్లగొండ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఇతర పోలింగ్ అధికారులు ర్యాండ మైజేషన్ నిర్వహించారు. రిజర్వ్ సిబ్బందిని కలుపు కుని జిల్లా పరిధిలోని మొత్తం 9490 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమై జేషన్ జరిపారు. వీరిలో 2368 పిఓలు, 2377 మంది, ఏపిఓలు, 4745 మంది ఓపిఓలు ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగ తులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ విధులకు నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్త ర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియకు రెవెన్యూ అదనపు కలె క్టర్ జె.శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఆర్డిఏ నాగిరెడ్డి, డీఈఓ బిక్షపతి తదితరులు హాజరయ్యారు.

## పార్వతి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నూతి శ్రీకాంత్ గౌడ్

ప్రజాపక్షం / వేములపల్లి: మండల కేంద్రంలో ఆమ నగల్లు గ్రామంలో కొలువైన శ్రీపార్వతి రామలింగే శ్వర దేవాలయాలంలోని స్వామివారిని బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ దర్శించుకు న్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు మణిశర్మ, సతీష్ శర్మ ఆయనకు అర్చనలు, అభిషేకాలు నిర్వ హించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.
తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరు కున్నట్లు చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల రూపురేఖలే మార బోతున్నాయన్నారు. శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవా లయం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఉంటా యని తెలిపారు.కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర దేవాలయం నిలిచింద న్నారు. తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ దేశబో యిన రవికుమార్, దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటే శ్వర్లు, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు బయ్య సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తి పాటి స్వరాజ్యలక్ష్మి, ఓబిసి మండల అధ్యక్షులు కోల పెద్ద సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లల సందీప్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు సహాయం చేయడం అభినందనీయం

వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ చైర్మన్




ప్రజాపక్షం / చౌటుప్పల్: అనాథలకు సహాయం చేయడం అభి నందనీయమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో రిలి యాబుల్ ట్రస్ట్ డైరెక్టర్ రవి అనాథలకు వివిధ రకాల వస్తువులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక వికలాంగులను దరి చేర్చుకొని సేవ చేయడం పట్ల అమ్మ నాన్న అనాథ ఆశ్రమం నిర్వాహకులను చైర్మన్ రాజు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి .బాబా షరీఫ్, బొడిగె బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా సునీల్

ప్రజాపక్షం / మునుగోడు: తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా జీడిమడ్ల సునీల్ సులే మాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ మాట్లా డుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా దళితులను ఆర్థికంగా రాజకీ యంగా సామాజికంగా అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చట్టాలను పకడ్బందీగా అమలు చేయా లని డిమాండ్ చేశారు. సునీల్ సులేమాన్‌కు ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్, జిల్లా అధ్యక్షులు పోలే రవి, ఎంఆర్‌పిఎస్ నియోజ కవర్గ అధ్యక్షుడు పందుల అశోక్, లింగాల ప్రభాకర్, ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో రూ.3.30 లక్షలు స్వాధీనం

ప్రజాపక్షం / మర్రిగూడ : పార్లమెంట్ ఎన్నికల నియమ నిబంధ నల మేరకు మండల పరిధిలోని చర్లగూడెం ఎక్స్ రోడ్డులో పోలీ సులు వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వాహనం లో సరైన పత్రాలు లేకుండా రూ 3.30లక్షలు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రంగా రెడ్డి తెలిపారు. నల్లగొండ పట్టణంకు చెందిన మహ్మద్ ముదాసిర్ అనే వ్యక్తి మాల్ నుండి నల్లగొండకు రూ.3.30 లక్షలు ఎలాంటి పత్రాలు లేకుండా వాహనంలో తీసు కువెళ్తుండగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## కంట్రోల్ రూమ్ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన అంశాలను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కంట్రోల్ రూమ్ ఇన్చార్జి అధికారులను ఆదే శించారు. మంగళవారం ఆమె సమీకృత కంట్రోల్ రూమ్‌ను ఆక స్మికంగా తనిఖీ చేసి ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల తనిఖీలను సీసీటీవీ వీడియోల ద్వారా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి వచ్చే ఎఫ్ఎస్‌టి ఎస్ఎస్‌టి బృందాలకు వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని అదేవిధంగా జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్డిఏ నాగి రెడ్డి ,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ తదితరులున్నారు.

# ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ గారి 13వ వర్ధంతి ని స్థానిక గౌడ సంఘము కార్యాలయంలో ఆత్మకూర్ (ఎం)గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న గౌడ్,కోశాధికారి రంగ స్వామి గౌడ్, డైరెక్టర్లు కృష్ణమూర్తి గౌడ్, దేవస్థాన చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్,గౌడ సంఘం సీనియర్ నాయకులు పరకాల నరసయ్య గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, పరకాల వెంకన్న గౌడ్, యువ నాయకులు చెరుకు విష్ణు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, బుషి గంపల శివ నారాయణ గౌడ్,పడమటి గుంటి యూత్ అధ్యక్షులు బూడిది శేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మల్లం నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్మ బిక్షం 13వ వర్ధంతి

**ప్రజాపక్షం/మోత్కూర్:** మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం ఆశయ సాధన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బీవీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళ వారం నాడు మోత్కూరు లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ధర్మభిక్షం తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలు అలవార్చుకొని 2 సార్లు ఎంపీ.ఎమ్మెల్యేగా ఎన్నికై పేద ప్రజల కోసం చట్ట సభలలో గల్లీ నుండి ఢిల్లీ దాకా తన వాణి వినిపించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పంగ యాదగిరి, కోమటి అనిల్, దొంతోజు నవీన్ ఏ రవి, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు కోనపురి సాంబశివుడు 13వ వర్ధంతి




**ప్రజాపక్షం /భువనగిరి:** నల్లగొండ ముద్దు బిడ్డ , పీడిత ప్రజల కోసం పోరుబాట చేసిన విప్లవ వీరుడు కోనపురి సాంబశివుడు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం భువనగిరిలో అమరవీరుల స్థూపం వద్ద శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట విరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సాంబశివుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పుట్టా వీరేష్ యాదవ్ మాట్లాడుతూ సాంబశివుడు పెద ప్రజల కోసం తన జీవితం అంతా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి అమరుడైన గోప్ప వ్యక్తి అని సాంబశివుడు చేసిన త్యాగానీ గుర్తించి అతని కుటుంబాన్ని కి తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన సురేష్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టీ రమేష్ యాదవ్, రేకలా రమేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు మర్రి పాండు యాదవ్, జిల్లా కుర్మ సంఘం నాయకులు ర్యాకల శ్రీనివాసు, నరాల రాజు యాదవ్, నర్సింహ, యాదవ్ భువనగిరి మండలం అధ్యక్షుడు చుక్కలు శంకర్ యాదవ్ , బాత్క అశోక్, శ్రీరామ్ శరత్ యాదవ్ రసాల లింగస్వామి యాదవ్, మల్లేష్, భుషబోయిన సిద్ధులు నరాల రాజు తో పాటు సాంబశివుడు రాములన్న అభిమానులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండః** మాజీ మావోయిస్టు బిఆర్ఎస్ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు దివంగత కొనపురి సాంబశివుడు 13వ వర్ధంతిని వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి, గుండెబోయిన అయోధ్య యాదవ్, సాంబశివుడు కూతురు స్వర్ణలత, తుమ్మల వెంకట్ రెడ్డి,పడమటి దామోదర్ రెడ్డి,డేగల పాండు మాద శంకర్, పడమటి మమతా నరేందర్ రెడ్డి,నారి మల్లేష్,నారీ నరసింహ, కొనపురి శ్రీశైలం, పంజాల రమేష్, బొడిగె సుదర్శన్,మంటి లింగయ్య, మంటి రమేష్, నరసింహ, రాజు ,బిక్షపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**ప్రజాపక్షం/చండూరుః** టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెనుభారం పడుతున్నందున పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఒక పేపర్ రాస్తే 200 వందలు, రెండు పేపర్లు రాస్తే 300 రూ.లు ఉండేదని కాని ఇప్పుడు ఒక పేపర్‌కి 1000రూపాయలు ,రెండు పేపర్లు రాస్తే 2వేలు ఫీజు చెల్లించడం సరికాదని అన్నారు. కాంగ్రేస్ పార్టీ నిరుద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేసి నిరుద్యోగులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు.

## నవజాత శిశువును వదిలివెళ్లిన సంఘటనపై విచారణ చేపట్టిన ఐసిడిస్ అధికారులు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండలం బంగారిగడ్డలో సోమవారం ఊరు ప్రక్కల ఉన్న వ్యవసాయ భూమిలో నవజాత శిశువును కని వదిలిపెట్టి వెళ్ళిన సంఘటనపై మంగళవారం రోజు మునుగోడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కవిత విచారణ చేపట్టారు. బంగారిగడ్డ గ్రామం మరియు చుట్టు ప్రక్కల గ్రామాలలో అనుమానం ఉన్న పరిసర ప్రాంతాలలోని మహిళలను, ఇటిక బట్టీల తయారి కోసం వచ్చిన మహిళ కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్స్ నివేశ, సుజాత, టీచర్లు పార్వతమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిష్కర్త సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి:** అవని క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఆవిష్కర్త సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను హైదరాబాదులో సోమవారం విడుదల చేసినట్లు మంగళవారం సినిమా డైరెక్టర్ భోగ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ హిందీ సినీ దర్శకుడు శేఖర్ పోస్టర్ రిలీజ్ చేసి ఈ సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందాలని ఆశీర్వదించారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మొదటి పాటను విడుదల చేస్తామని చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవలే ఈ దర్శకుడి ద్వారా తెరకెక్కిన ప్రముఖ స్వాతంత్ర్యా సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి జీవిత చరిత్ర ఆధారంగా తీసిన డాక్యుమెంటరీ చిత్రం యూనిటీ కి భారతీయ ఇంటర్నేషనల్ బెస్ట్ హిస్టారికల్ డాక్యుమెంటరీగా రెండు అవార్డులను దక్కించుకోవడం విశేషం.ఈ కార్యక్రమంలో సినిమా నిర్మాత రుద్ర నవీన్ కెమెరామెన్ ఉపేంద్ర సురపల్లి మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ కూరాకుల నటీనటుకులు రామ్ నూకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసీ పూర్ణచంద్ర కోరారు. మంగళవారం స్థానిక రైతువేదికలో నియోజకవర్గస్థాయి విలేజ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ల అమ్మ ఆదర్శ పాఠశాల అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ కార్యక్రమం ఉద్ధేశ్యమన్నారు. అధికారులు సమన్వయంతో పనులు గుర్తించాలని, పనులను బట్టి రూ.5 లక్షల నుంచి రూ.30లక్షల వరకు మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిశర్మ, కరుణాకర్‌రావు, జానయ్య, కృష్ణమూర్తి, పద్మ తదితరులు ఉన్నారు.

### ఆసుపత్రిని పరిశీలించిన జెసి

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం జేసీ పూర్ణచంద్ర తనిఖీ చేశారు. ఆసుపత్రి డాక్టర్ల, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రేయింబవళ్లు డ్యూటీలో వైద్యులు ఉండాలని, సమయం పాటించాలని న్నారు. వేసవిలో కుక్కల స్వైరవిహారం చేస్తాయని, కక్క కాటుకు గురైన వారికి మందులు అందుబాటులో ఉండాలన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ సమరద్‌శ్రీనివాస్, ఆర్ఎంఓ రాంబాబు, మెయిన్ఖాన్, డాకర్లు ఉన్నారు.